ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
మంగళవారం | 12 మే, 2026 | పేజీలు : 08

## జనగణన గృహజాబితా ప్రక్రియ పకడ్బందీగా పూర్తి



వివరాలు మెయిన్‌లో...

# మిల్లుల్లో ధాన్యం దిగుమతి వేగవంతం

### రానున్న 15 రోజులు కీలకం

### మిల్లర్లు, రవాణా ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా




**ప్రజాపక్షం/కరీంనగర్:** ధాన్యం కేటాయించిన రైస్ మిల్లుల్లో దిగుమతి ప్రక్రియ వేగవంతం చేసి కొనుగోళ్లలో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులు, రైస్ మిల్లర్స్, ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అన్నారు. తద్వారా కొనుగోలు రవాణా ప్రక్రియలో మరింత వేగం పెరుగుతుందని తెలిపారు. అధికారులు, మిల్లర్లు, రవాణాదారుల సమన్వయంతోనే కొనుగోళ్ల ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయగలమని అన్నారు. కొనుగోళ్ల ప్రక్రియ వేగానికి మిల్లర్లు సాధ్యమైన మేర ఎక్కువమంది హమాలీలను ఏర్పాటు చేయాలని అన్నారు. మిల్లర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. రానున్న రెండు వారాల్లో పెద్ద మొత్తంలో ధాన్యం సేకరించాల్సి ఉంటుందని, అందుకు తగిన రీతిలో అందరూ సన్నద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. మండల ప్రత్యేక అధికారులు కొనుగోళ్లను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఆర్‌డిఓ మహేశ్వర్, పౌర సరఫరాల అధికారి నర్సింగరావు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రజనీకాంత్, డి ఆర్ డి ఒ శ్రీధర్, డి సి ఒరామానుజాచారి, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో నైపుణ్యం వెలికితీసేందుకే సమ్మర్ క్యాంపుల నిర్వహణ

* జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్* సిరిసిల్ల పట్టణం గీతానగర్ పిఎంశ్రీ పాఠశాలలో సమ్మర్ క్యాంప్ ప్రారంభం
* విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు




**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** నిత్యం పుస్తకాలతో కుస్తీ పట్టే విద్యార్థులకు ఒత్తిడి కలగకుండా, వారిలో ఉన్న నైపుణ్యాలను వెలికితీసి వారి సామర్థ్యాన్ని పెంపొందించేందుకు సమ్మర్ క్యాంపులను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నేటి నుండి ఈ నెల 17వ తేదీ వరకు నిర్వహించనున్న విద్యా వారోత్సవాల సందర్భంగా సిరిసిల్ల పట్టణం గీతానగర్ లోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం సమ్మర్ క్యాంపు ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యా వ్యవస్థలో చేపట్టిన సంస్కరణలు క్షేత్ర స్థాయిలో వివరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యా వారోత్సవాలు నిర్వహించడానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈరోజు జిల్లాలోని 9 పీఎంశ్రీ పాఠశాలతో పాటు, కేజీబీవీ రుద్రంగి లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రోజువారీగా ఈరోజు నుండి 17 వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు.ఈరోజు మౌలిక వసతుల పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, సమ్మర్ క్యాంపుల ప్రారంభం, రెండవ రోజు పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు రాసే

తరువాయి 2 లో...

# అక్రమంగా చెరువు మట్టి దందా !

* శాలగుండ్లపల్లి చెరువుకు 'కన్నం'!* రైతుల పేరు చెప్పి దర్జాగా మట్టి కబ్జా.. పట్టించుకోని అధికారులు ? * నామమాత్రపు గ్రామపంచాయతీ తీర్మానం?



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం పారుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని శాలగుండ్లపల్లి చెరువు అక్రమ తవ్వకాలకు అడ్డాగా మారింది. చెరువు నీటి నిల్వ సామర్థ్యం పెంచుతామన్నది సాకు మాత్రమేనని, అసలు లక్ష్యం మట్టి దోపిడీయేనని స్థానికులు మండిపడుతున్నారు.

**గ్రామపంచాయతీ నామమాత్రపు తీర్మానం :** చెరువులో పూడిక తీసి నీటి నిల్వ పెంచుతామంటూ గ్రామ పంచాయతీలో నామమాత్రపు తీర్మానం చేయించి, ఆ ముసుగులో భారీగా తవ్వకాలు జరుపుతూ భారీ వాహనాలలోమట్టినియథేచ్ఛగా నేషనల్ హైవే రోడ్డుకు తరలిస్తున్నా రు.

**రైతుల పేరు చెప్పి హైవే రోడ్డుపనులకు మట్టి తరలింపు :** రైతుల పొలాలకు వెళ్లాల్సిన సారవంతమైన మట్టిని, కాంట్రాక్టర్లు తమ స్వలాభం కోసం నేషనల్ హైవే రోడ్డు పనులకు యథేచ్ఛగా తరలిస్తూ డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం.?

**దర్జాగా దోపిడీ :** పట్టపగలేజెసిబిలు, భారీ టిప్పర్లతో చెరువు గర్భాన్ని తవ్వేస్తున్నా అడ్డుకోవాల్సిన యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది.

**అధికారుల మౌనం – అనుమానాలు? :** కళ్ళముందే ఇంత దందా జరుగుతున్నా అటు రెవెన్యూ, ఇటు నీటిపారుదల శాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక 'లోపాయికారీ' ఒప్పందాలు ఉన్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.?చెరువు మట్టిని కమర్షియల్ అవసరాలకు అమ్ముకుంటున్న మాఫియాపై తక్షణమే విచారణ జరిపించాలని, జిల్లా కలెక్టర్ ఈ వ్యవహారంపై స్పందించి శాలగుండ్లపల్లి చెరువును కాపాడాలని గ్రామస్థులు కోరుతున్నారు.కాగా అక్రమ మట్టి తరలింపు జరుగుతున్న ప్రదేశానికి రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజబాబు, జిపిఓ కుమారస్వామి, ఇరిగేషన్ సిబ్బంది తోపాటు కానిస్టేబుల్ అశోక్ వచ్చి చెరువు తవ్వకానికి సంబంధించిన అనుమతి పత్రాలు చూపించాలని కోరగా వారి వద్ద ఎలాంటి పత్రాలు లేవు. కొద్దిసేపటి తర్వాత స్థానిక సర్పంచ్ చొప్పరి సంపత్ వచ్చి గ్రామపంచాయతీ నామమాత్రపు తీర్మానాలు చూపడం కోసం మెరుపు.!

# రైతుల వడ్లకు తరుగుల తూటాలు

నియోజకవర్గంలో దోపిడీ వ్యవస్థకు రెక్కలు* 40 కిలోల బస్తాకు 3కిలోల కోతలు* అన్‌లోడ్ పేరుతోనూ అదనపు వసూల్లు* తరుగు లేకుండా ధాన్యం కొనాలని డిమాండ్



**ప్రజాపక్షం/సోమన్‌పల్లి :** ప్రభుత్వం రైతులను ఆదుకుంతుందని చెప్తూనే వడ్ల కొనుగోలు కేంద్రాల ద్వారా రైతన్నలను నిలువునా దోచుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సోమన్ పల్లి ఐకేపీ కేంద్రాల్లో, సమీప గ్రామాల్లో ఇటీవలే తరుగు పేరుతో రైతులనే దోచుకుంటున్నట్లు సామజిక మాద్యమం ద్వారా వెలుగులోకి రావడంతో నియోజకవర్గంలో అధికారుల నిర్లక్ష్య ధోరణి కళ్ళకు కట్టినట్లు కనిపిస్తున్నాయని, బస్తాకు 40 కిలోల వడ్లు తూకం వేస్తూనే 3కిలోల కోత విధిస్తూ రైతులకు భారీ నష్టం కలిగిస్తున్నారని రైతులు మండిపడ్డారు. ఒకవైపు అకాల వర్షాల కారణంగా భారీగా నష్టపోయిన రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వ అధికారులు సైతం కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరుతో జరుగుతున్న దోపిడీ జరుగుతున్నా ముడుపులు అందుకుంటూ చూసి చూడనట్లు వ్యవహరించడం రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని, రైతుల దగ్గర ఇష్టారీతిగా వసూళ్లు చేస్తున్నారని, వర్షాభావ, అకాల వర్షాల ప్రభావంతో రైతులు ఇప్పటికే నష్టాల్లో ఉన్నారని, ఇలాంటి సమయంలో తరుగు పేరుతో మరింత భారం మోపడం అన్యాయమని, తక్షణమే జిల్లా అధికారులు జోక్యం చేసుకుని,రైతులపై అదనపు భారం మోపకుండా, కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి అక్రమ తరుగు లేకుండా ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా నిర్వహించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## మూత్రశాల నిర్మాణంతో విద్యార్థులకు ఇబ్బందులు తొలుగుతాయ్

ప్రజాపక్షం/మల్లాపూర్ : మొగిలిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం నిర్మించిన మూత్రశాలలను స్థానిక సర్పంచ్ గోల్కొండ కళా రమేష్ తో కలిసి టిపిసిసి నాయకులు జువ్వడి కృష్ణారావు సోమవారం ప్రారంభించారు. మూత్రశాలల నిర్మాణంతో విద్యార్థులకు ఇబ్బందులు తొలగుతాయని యుద్ధ ప్రాతిపదికన నిర్మించి అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని కృష్ణారావు అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ రాగసుధ, ఎంఈఓ దామోదర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నల్ల రాజన్న, నాయకులు గడ్డం లక్ష్మి రెడ్డి,జలపతి రెడ్డి, వరద సురేష్,గాజుల గంగాధర్,రాజేందర్ రెడ్డి నర్సారెడ్డి, అంతడుపుల నర్సయ్య,మహిపాల్ రెడ్డి, చిన్నయ్య రాము ఆనంద్,మహేష్, తదితరులు ఉన్నారు.

## 12న హిందూ ఏక్తా యాత్ర

ప్రజాపక్షం/చొప్పదండి:కరీంనగర్ జిల్లాలో ఈ నెల 12 హనుమాన్ జయంతి సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో కరీంనగర్ లో హిందూ ఏక్తా యాత్ర ర్యాలీని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీ నారాయణ పిలుపునిచ్చారు. సాయంత్రం నాలుగు గంటలకు పట్టణంలోని వైశ్య భవన్ నుంచి ర్యాలీ ప్రారంభమవుతుందని, ర్యాలీలో భారీ హనుమాన్, సీత రాముడు లక్ష్మణుల ప్రతిమ దేవుళ్ల భారీ విగ్రహాల ప్రదర్శన, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఢిల్లీ , తెలంగాణల నుంచి వచ్చిన కళాకారులు హాజరై వారి కళలను ప్రదర్శిస్తుంటారని పేర్కొన్నారు. కరీంనగర్ పట్టణం మొత్తం కాషాయంతో , కళాకారులతో పూర్తిగా నిండిపోతుందని, కావున హిందూ బంధువులు హనుమాన్ భక్తులు, మహిళలు, కళాకారులు పార్టీలకతీతంగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రవీంద్రభారతిలో గోదురు విద్యార్థినికి ఘన సన్మానం



ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం: హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో పదవ తరగతి ఫలితాల్లో మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బిసిటిఏఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోదురు ఉన్నత పాఠశాల విద్యార్థిని గిన్నె ప్రణీతను ఎంపీఆర్ కృష్ణయ్య, ఎంపి మల్లురవి చేతుల మీదుగా విద్యార్థిని సన్మానం అందుకున్నట్లు ఎంఇఒబండారి మధు తెలిపారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి బండారి మధు, సర్పంచ్ బండి రాజేష్,ఉపసర్పంచ్ ఒంకారి లక్ష్మణ్,గ్రామ పెద్దలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు ప్రణీతను అభినందించారు.

# లక్కీ డ్రా ద్వారా నాన్ మైనారిటీ విద్యార్థుల ఎంపిక




ప్రజాపక్షం/కోరుట్ల : తెలంగాణ మైనారిటీ గురుకుల విద్యాలయాల సంస్థ (టిఎంఆఇఐఎస్) పాఠశాలల్లో ప్రవేశాల కోసం లక్కీ డ్రా విధానం ప్రధానంగా 5వ తరగతి అడ్మిషన్ల సమయంలో, సీట్ల కంటే దరఖాస్తులు ఎక్కువగా ఉన్నప్పుడు నిర్వహిస్తారు.అందులో భాగంగా సోమవారం రోజున కోరుట్ల మైనారిటీ గురుకులంలో ఐదవ తరగతి నాన్ మైనారిటీ విద్యార్థుల ఎంపిక లక్కీ డ్రా ద్వారా నిర్వహించారు.ఈ లక్కీ డ్రా నందు నాన్ మైనారిటీ విద్యార్థులలో అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బిసి, ఒసి విద్యార్థులకు ఈ అవకాశం కల్పించడం జరిగింది.2026–2027 సంవత్సరానికి నాన్ మైనారిటీ విద్యార్థుల లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేయడం జరిగింది.ఇందులో 20 మంది బిసి,ఎస్సి5, ఎస్టి3, ఒసి2 విద్యార్థులను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేయడం జరిగింది.ఈ లక్కీ డ్రా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా రీజినల్ లెవెల్ కో ఆర్డినేటర్ రమేష్ లాల్ హాత్కర్, ప్రిన్సిపాల్ జె. రాములు సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు, పేరెంట్స్ సమక్షంలో ఈ లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేయడం జరిగింది. ఈ లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేయబడ్డ విద్యార్థులు తమ యొక్క ఏదేని రెండు ఒరిజినల్ ధృవీకరణ పత్రాలను ఈ నెల 20 వరకు సమర్పించాలని తెలిపారు.ప్రిన్సిపాల్ జే. రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి ఉన్నత విద్య బోధన, వసతులు అందిస్తున్నాయి. మైనారిటీ గురుకుల పాఠశాలలు ఉచిత విద్య వసతులు కల్పిస్తూ ఆంగ్ల మాధ్యమంలో ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు దోహద పడుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఖాజా మొహియుద్దీన్, కళాశాల కో ఆర్డినేటర్ లావణ్య,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్



ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ : వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపు జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వేసవి ఉచిత శిక్షణ శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు.పేద మధ్యతరగతి ప్రజల పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలిసిన బాధ్యత ప్రభుత్వ ఉపాధ్యాయులదే నన్నారు.ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్య అభివృద్ధి కి కృషి చేస్తున్నారన్నారు. పిల్లల తో పాటు వారి కుటుంబం తో ఉపాధ్యాయులు అనుబంధాన్ని ఏర్పరచుకోవాలని, పిల్లల అలవాట్లు,వారి వ్యాపకం పై దృష్టి పెట్టి బోధన జరపాలన్నారు.ప్రభుత్వం వేసవి శిక్షణ శిబిరం తో ప్రతి విద్యార్థిపై ప్రభుత్వం ఖర్చు చేయడం జరుగుతుంద న్నారు .ఈ కార్యక్రమంలో కమిషనర్ సత్య ప్రణవ్,డిఈవో రాము ,కౌన్సిలర్ ప్రశాంత్ రావు,ఉపాధ్యాయ సంఘం నాయకులు ఆనంద్ రావు,ప్రసాద్ రావు,అమర్నాథ్ రెడ్డి,విద్యార్థులు,తల్లి దండ్రులు,పట్టణ నాయకులు,పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలకు పరిష్కారం :కలెక్టర్ గరిమ అగ్రవాల్

### ప్రజావాణికి 165 దరఖాస్తుల రాక

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : ప్రజావాణి అర్జీలకు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రజావాణి ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 165 దరఖాస్తులు రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు పంపించి తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, పాల్గొన్నారు.

**జనగణన కార్యాలయాలకు కంప్యూటర్, ప్రింటర్ల అందజేత..**

జనగణన – 2027 భాగంగా కార్యకలాపాలను అంతరాయం కలగకుండా నిర్వహించేందుకు జనగణన ఛార్జ్ అధికారులకు కంప్యూటర్, ప్రింటర్లను జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలతో పాటు జిల్లాలోని మండలాల ఛార్జ్ అధికారులకు అందజేశామని తెలిపారు. జనగణన ప్రక్రియను సమగ్రంగా, ఖచ్చితంగా నిర్వహించేందుకు, సమాచార సేకరణ, నివేదికల తయారీ వేగవంతంగా చేసేందుకు కంప్యూటర్లు, ప్రింటర్లు ఉపయోగపడతాయని అన్నారు. అధికారులకు అందజేసిన పరికరాలను సమర్థవంతంగా వినియోగించి, క్షేత్ర స్థాయిలో సిబ్బందికి అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస చారి, ఎస్ ఓ సంపత్, ఛార్జ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాతృ మరణాలు జరగకుండా తగిన చర్యలు

ప్రజాపక్షం/పెద్దపల్లి : సోమవారం రోజున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ తన కార్యాలయంలో మాతృ మరణాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఇటీవల సంభవించిన ఒక మాతృ మరణంపై సమగ్ర సమీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా మాతృ మరణానికి దారితీసిన సామాజిక, ఆర్థిక, ఆరోగ్య సంబంధిత పరిస్థితులు, గర్భిణీకి అందిన వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షల స్థితి, అత్యవసర రవాణా సేవలలో ఏవైనా ఆలస్యాలు చోటుచేసుకున్నాయా అనే అంశాలను వివిధ కోణాల్లో విశ్లేషించారు.భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవలసిన చర్యలపై సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ హై రిస్క్ గర్భిణీలు వైద్యులు సూచించిన జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణీ స్త్రీలకు అవసరమైన అన్ని రకాల వైద్య పరీక్షలు, డయాగ్నొస్టిక్ సేవలు, స్కానింగ్ సదుపాయాలు, ప్రసవ సేవలు సమర్థవంతంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నిష్ణాతులైన వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ సేవలకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో గర్భిణీలు 102 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వి. వాణిశ్రీ, వైద్య అధికారులు డాక్టర్ లక్ష్మీ భవాని, మేడారం పి హెచ్ సి వైద్య అధికారి డాక్టర్ సుష్మిత, సంబంధిత సిబ్బంది,మాతృ మరణ బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

( మొదటిపేజీ తరువాయి)

### క్యాంపులు ప్రారంభం

విద్యార్థులకు రెమిడియల్ తరగతుల ప్రారంభం, ఇంటర్మీడియట్ విద్యార్థుల రెమిడియల్ తరగతుల ముగింపు, మూడవ రోజు పాతశాల విద్యా కార్యక్రమాలపై సర్పంచ్‌లతో నియోజకవర్గ స్థాయిలో వర్క్‌షాప్ నిర్వహణ, నాలుగవ రోజు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట, తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహణ, ఐదవ రోజు పుస్తక పఠనం ప్రాముఖ్యతపై జిల్లా, మండల గ్రంథాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు, ఆరవ రోజు ఆర్ట్, క్రాఫ్ట్ & కల్చరల్ డే నిర్వహణ, ఏడవ రోజు విద్యా విజయోత్సవ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపులో భాగంగా నాట్యం, సంగీతం, చేతిరాత, చిత్రలేఖనం, కర్రసాము ఆటలు నేర్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి రోజు విద్యార్థులకు ఉదయం 8 నుండి 12 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఏ పాఠశాల విద్యార్థులైనా ఇందులో పాల్గొనేందుకు అవకాశం ఉంటుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యా వారోత్సవాల ముగింపు రోజు విద్యా విజయోత్సవ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించి అత్యుత్తమైన మార్కులను పొందిన విద్యార్థులకు సన్మానం చేసి, నగదు బహుమతి ప్రోత్సాహకంగా ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. సిరిసిల్ల గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అన్ని రకాల మౌలిక వసతులు, సదుపాయాలు ఉన్నాయని, ఈ పాఠశాలలో ప్రవేశాల కోసం ప్రవేశ పరీక్షలు నిర్వహించే స్థాయిలో డిమాండ్ ఉందని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందిస్తున్నామని తెలిపేందుకు ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి ఫలితాల్లో 589 మార్కులు సాధించి, అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థిని అంకాలపు సిరికి సన్మానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వెలుముల స్వరూప, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్, మండల విద్యాధికారి రఘుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి:అదనపు కలెక్టర్

ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ : ప్రజావాణి అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజ గౌడ్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను అదనపు కలెక్టర్ స్వీకరించి మాట్లాడారు.పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు .అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 68 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు,పాల్గొన్నారు.

## బండి భగీరథపై ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు?

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : బండి సంజయ్ కుమారునిపై ఫిర్యాదు చేసినప్పటికీ అధికార కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ కళ చక్రపాణి ప్రశ్నించారు. సోమవారం సిరిసిల్ల బి.ఆర్.ఎస్ భవన్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. హిందూ మైనర్ బాలికపై ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడిన ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇంకొకరిని విమర్శించే ముందు మీ కుటుంబ పరిస్థితి ఏం దో ఆలోచించి మాట్లాడాలని అన్నారు. కేటీఆర్ కెసిఆర్ పై మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. అ నంతరం బండి భగీరథను పోక్సో కేసులో వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా ఎస్పీ మహేష్ బి గితె కు నాఫ్సాబ్ చైర్మన్ కొ ండూరి రవీందర్ రావు, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆ గయ్య,బీటీ నర్సింగరావు, గూడూరి ప్రవీణ్,జిందం చక్రపాణి లతో కలిసి వినతి పత్రం అందజేశారు. కౌన్సిలర్ సభ్యులు కోఆప్షన్స్ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అనిమల్ హౌజ్ ప్రారంభోత్సవం

ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:కరీంనగర్ లోని మానేరు డ్యామ్ పక్కన శాతవాహన ఫార్మస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ వారోత్సవాల సంధర్భంగా యానిమల్ హౌస్ ఉపకులపతి ఆచార్య యు.ఉమేష్ కుమార్ ప్రారంభించారు. జంతు ప్రయోగశాల జంతువులకు ఆశ్రయం కల్పించి వాటిని సంరక్షించడానికి ఫ్రీ క్లినికల్ రీసెర్చ్ చేయడానికి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తూ, కొత్త ఔషధ ఆవిష్కరణలో భద్రత, సమర్థతను నిర్ధారించడానికి బి ఫార్మసీ, ఎం ఫార్మసీలలో కొత్త ఆవిష్కరణలను చేయడానికి, కొత్త పరిశోధనలు చేసి అంతర్జాతీయ స్థాయిలో సదస్సులలో పాల్గొనడానికి అధ్యాపకులకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ జంతుశాల ద్వారా ఏదైనా కొత్త ఔషధాన్ని కనుగొన్నప్పుడు మనుషులలో ఉపయోగించడానికి ముందు దాని భద్రతను జంతువులలో పరీక్షించి నిర్వహించడానికి విద్యార్థులకు ఔషధ నిర్వహణ జీవ సంబంధమైన యంత్రాంగాల విషయాలను నేర్చుకోవడానికి వీలు కల్పిస్తుందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డా.శ్రీశైలం, సిడిసి డీన్ డా.జాఫర్, డా.శ్రీవాణి, డా.నజీముద్దీన్ మున్వర్, అధ్యాపకులు డా.క్రాంతి, డా.అనిల్, డా. భాగ్యలక్ష్మి, డాక్టర్ శ్రీవిద్య, డా. అర్చన, బోధనేతరసిబ్బంది,విద్యార్థులుపాల్గొన్నారు.

# బండి కొడుకు అంశంలో కాంగ్రెస్ మౌనం వెనుక అర్థమేమిటి?

ప్రజాపక్షం/గంగాధర:కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడు బండి భగీరథ్‌పై 17 ఏళ్ల మైనర్ బాలిక ఫిర్యాదు మేరకు పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు కావడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిందని, ఈ అంశంపై కాంగ్రెస్ నాయకులు ఎందుకు మౌనం వహిస్తున్నారని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గంగాధరలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మైనర్ బాలిక ఫిర్యాదు వంటి అత్యంత సున్నితమైన అంశంలో ప్రభుత్వం, పోలీసులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించి బాధితురాలికి తక్షణ సహాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేసు నమోదై ఉన్నప్పటికీ బండి భగీరథ్ ఇప్పటికీ ఎక్కడ ఉన్నాడు? ఎందుకు అరెస్టు చేయడం లేదు? చట్టం సామాన్యులకు ఒకలా.. అధికార పార్టీలకు మరోలా అమలవుతుందా? అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రానికి అమ్మనవుతా అంటూ గతంలో ప్రగల్బాలు పలికిన కల్వకుంట్ల కవిత ఇప్పుడు ఎందుకు మౌనం వహిస్తున్నారని విమర్శించారు. బాధిత బాలికకు అన్యాయం చేయాలని, మధ్యవర్తిత్వం వహించిన సంగప్పపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితురాలు మైనర్ కావడంతో ఈ కేసును అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని రాజకీయ ఒత్తిళ్లు, హోదాలు పక్కనపెట్టి బండి భగీథ్‌ను అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. మైనర్ బాలిక న్యాయం జరగకపోతే ప్రజల్లో చట్టంపై విశ్వాసం దెబ్బతింటుందన్నారు. బాధిత బాలికకు న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేచినేని నవీన్ రావు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ వైర్లతో పొంచివున్న ప్రమాదం

అధికారుల నిర్లక్ష్యంపై రైతుల ఆగ్రహం

కర్రలే దిక్కు.. ప్రాణాలు అరచేతిలో..!



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పోతారం నుండి పారుపల్లి వెళ్లే రహదారిపై విద్యుత్ తీగలు మృత్యుపాశాలుగా మారాయి.ఓర్రెపై నూతనంగా బ్రిడ్జి నిర్మించడంతో రహదారి ఎత్తు పెరిగింది. ఫలితంగా పైన ఉన్న విద్యుత్ తీగలు ప్రయాణికులకు, రైతులకు తగిలేంత కిందికి వేలాడుతున్నాయి.ఈ ప్రమాదకర పరిస్థితిపై అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కర్రలే దిక్కు.. ప్రాణాలు అరచేతిలో.. విద్యుత్ తీగలు రోడ్డుకు ఆనుకుని ఉండటంతో ఏ క్షణాన ఏం జరుగుతుందోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించకపోవడంతో విధిలేని పరిస్థితుల్లో రైతులు విద్యుత్ స్తంభాలకు బదులుగా కర్రలను అమర్చి తాత్కాలికంగా వైర్లను పైకి నెట్టారు. గాలివాన వచ్చినప్పుడు ఈ వైర్లు రోడ్డుపై పడుతున్నాయని, రాత్రి వేళల్లో రాకపోకలు సాగించే వారు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పదిసార్లు చెప్పినా పట్టించుకోరా? పోతారం సర్పంచ్ ఊట్ల చరణ్ఈ సమస్యపై పోతారం సర్పంచ్ ఊట్ల చరణ్ మాట్లాడుతూ విద్యుత్ అధికారుల తీరుపై మండిపడ్డారు. ముత్తారం విద్యుత్ ఏఈకి పదిసార్లు ఫిర్యాదు చేసినా కనీసం పట్టించుకోవడం లేదు. మూడు చోట్ల వైర్లు అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయని చెప్పినా, అధికారులు కనీసం క్షేత్రస్థాయి పరిశీలనకు కూడా రాలేదు. రైతులు ప్రాణాలకు తెగించి కట్టెలతో వైర్లను ఆపుతున్నారు. భవిష్యత్తులో ఏదైనా ప్రమాదం జరిగితే దాన్కికి పూర్తి బాధ్యత ఏఈ రాజేందర్,విద్యుత్ సిబ్బందిదే అని ఆయన హెచ్చరించారు.తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి ,శాశ్వత ప్రాతిపదికన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# బండి సంజయ్‌ని మంత్రి పదవి నుండి తక్షణమే తొలగించాలి

ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్



ప్రజాపక్షం/కరీంనగర్:అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బండి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని, బండి సంజయ్ ని మంత్రి పదవి నుండి తక్షణమే తొలగించాలని ప్లే కార్డులతో మంచిర్యాల చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. బీజేపీ నాయకులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు ఒక మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడడాన్ని అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ తీవ్రంగా ఖండించారు. వెంటనే అరెస్టు చేయాలనీ డిమాండ్ చేశారు. సామాన్యులకు ఒక న్యాయం ధనవంతులకు, ప్రజా ప్రతినిధులకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. సామాన్యులు పోలీస్ స్టేషన్ కు వెళ్ళితే న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేసి చేతులు దులుపుకోవడం కాకుండా హోంశాఖ, డీజీపీ ఈ కేసు విషయంలో కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. తక్షణమే అరెస్ట్ చేసి, బాధిత కుటుంబానికి రక్షణ కల్పించి, న్యాయం చేయాలన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన రాజకీయ, అధికార బలంతో కేసును ఉపసంహరించుకోవాలంటూ బాధితులను బెదిరించడం జరుగుతుందని, కేసును కూడా పక్కదోవ పట్టించే పరిస్థితి కనపడుతుందని అన్నారు. బాధితులకు తక్షణమే పూర్తిస్థాయి రక్షణ కల్పిస్తూ, ఆ కుటుంబంపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బద్రినేత, అరుణ్ , కల, లత, అరుణ, శారదా శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ పరిష్కరించాలి

కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



ప్రజాపక్షం/కరీంనగర్:ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 129 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని, పెండింగ్ దరఖాస్తులు క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ డివిజన్లో పరిధిలో ఆర్డీవోల ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. కరీంనగర్ రెవెన్యూ డివిజన్ కు 40 దరఖాస్తులు, హుజురాబాద్ రెవిన్యూ డివిజన్ కు 16 దరఖాస్తులు వచ్చాయి. కలెక్టర్, రెవిన్యూ డివిజన్లలో వచ్చిన మొత్తం 185 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఆర్డీఓ మహేశ్వర్, జెడ్పి సీఈవో శ్రీనివాస్, డి ఆర్ డి ఓ శ్రీధర్, ఏవో సుధాకర్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉంది

సూర దేవరాజు సిరిసిల్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు



ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్ల: తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కొరకు అనేకమైన పథకాల అందిస్తూ పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు పేర్కొన్నారు. సోమవారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు చంద్రంపేట లో కోడం రేఖరవలి నీల శ్రీనివాస్ ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు నిర్మల హాజరయ్యారు. నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తుందని అన్నారు. ఇల్లు లేని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక మంది నిరాశ్రయులకు సొంత ఇల్లు నిర్మాణం చేసుకోవడం ఆనందకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో నూనె శ్రీనివాస్, కత్తెరపాక ఎల్లయ్య, కోడం నాగభూషణం, గుడిసెట్టి బాలరాజు, తడుక వెంకటేశం, మ్యాన సత్యనారాయణ, సదుల గంగాధర్, కోలకని రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 6 దరఖాస్తులు

ప్రజాపక్షం/మానకొండూర్ :మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 6 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ విజయ్ కుమార్ తెలిపారు. భూమికి సంబంధించి 4, పెన్షన్ కొరకు 1, ఇందిరమ్మ ఇళ్ల కొరకు 1 వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వి.వి. వరలక్ష్మి, ఐకేపీ ఏపీఎం రాజేందర్ ఇతర శాఖల అధికారులు ఉన్నారు.

# మానకొండూర్ మండల విద్యాధికారిగా రాపెల్లి శ్రీనివాస్

ప్రజాపక్షం/మానకొండూర్:మండలంలోని వెల్ది జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న రాపెల్లి శ్రీనివాస్ మండల విద్యాధికారిగా సోమవారం మండల వనరుల కేంద్రం (ఎంఆర్సి) లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ విద్యా వ్యవస్థ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. మండలంలోని అన్ని విద్యా విభాగాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లి, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ప్రత్యేక చర్యలు చేపడతానని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది సహకారంతో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచేందుకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, గెజిటెడ్ హెచ్ఎం అసోసియేషన్ నాయకులు, గతంలో మండల విద్యాధికారిగా విధులు నిర్వహించిన దాసి శ్రీనివాస్, మండల విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా కార్యవర్గం ఎన్నిక

ప్రజాపక్షం/కరీంనగర్:తెలంగాణ ప్రజానాట్య మండలి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామానికి చెందిన వరకోలు సదానందం,జిల్లా ప్రధాన కార్యదర్శిగా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన దుద్దేల సమ్మయ్య లు ఎన్నికైనట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ ప్రకటించారు. కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో జరిగిన జిల్లా మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. సదానందం, సమ్మయ్య తో పాటు జిల్లా ఉపాధ్యక్షులుగా కెంసారం కోమల,బరిగెల విజయ్,నరేష్ జిల్లా సహాయ కార్యదర్శులుగా మంజుల,అందె తిరుపతి, సత్రం సరిత జిల్లా కోశాధికారిగా బోలుమల్ల రాజమౌళి లను ఎన్నుకున్నట్లు పల్లె నర్సింహ తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి సదానందం, సమ్మయ్య లు మాట్లాడుతూ కళ కళ కోసం కాదు ప్రజల కోసమనే నినాదాన్ని పూర్తిగా విశ్వసించి ప్రజల కష్టసుఖాలపై పాటలు పాడుతామని,సమాజంలో జరిగే పరిణామాలను అవగాహన చేసుకొని సమాజ హితం కోసం కళాకారులుగా మావంతు కర్తవ్యాన్ని నిర్వర్తిస్తామని ఈ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకత్వానికి, సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# రాయపట్నంలో బీటీ రోడ్డు పనులు ప్రారంభం




ప్రజాపక్షం/ధర్మపురి : ధర్మపురి మండలం రాయపట్నం గ్రామంలో సోమవారం బీటీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ రాందేని మొగిలి పంచాయతీ రాజ్ ఏఈ మహేందర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.రాయపట్నం కరీంనగర్ ప్రధాన రహదారి నుండి ఒక కిలోమీటర్ మేర రూ.30 లక్షల పీఆర్ నిధులతో నిర్మించనున్న ఈ రోడ్డుతో స్థానికంగా ఉన్న రైతులకు ఎంతగానో ఉపయోగకరంగా వుంటుందని సర్పంచ్ తెలిపారు. బీటీ రోడ్డు కి నిధులు మంజూరు చేయించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు గ్రామ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సర్పంచ్ మొగిలి చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ చిలుక రామన్న,ముక్కెర ప్రశాంత్,కాంద్రపు లక్ష్మణ్, బాలె గురువయ్య,గొల్ల అంజన్న,గటికె కమలాకర్,అంజి, మధుకర్,వెంకటేశ్వర్లు,రఘు,వెంకటేష్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు,గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు

## కిక్ బాక్సింగ్ పోటీల్లో గణేష్‌కు గోల్డ్ మెడల్

ప్రజాపక్షం/ధర్మపురి : ఈనెల 9,10 తేదీల్లో రంగారెడ్డి జిల్లాల్లోని కటేదాన్ స్పోర్ట్స్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో ధర్మపురి మండలం తుమ్మెనాల గ్రామానికి చెందిన మామిడిపెల్లి గణేష్ అద్భుత ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించినట్లు కిక్ బాక్సింగ్ కోచ్ కస్తూరి ప్రవీణ్ తెలిపారు.అండర్ 19 ప్లస్ క్రియేటివిటీ ఫామ్ 51 కేజీ విభాగంలో పాల్గొని బంగారు పతకం సాధించి,వచ్చే నెలలో హర్యానా రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కోచ్ తెలిపారు.గణేష్‌ను తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు తోపాటు పలువురు అభినందించారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి అండగా అమ్మా చారిటబుల్ ట్రస్ట్

ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం యామాపూర్ గ్రామంలో ఆదివారం షార్ట్ సర్క్యూట్‌తో నిరుపేద కుటుంబం గుడిసె పూర్తిగా దగ్ధమైంది. ఘటన తెలుసుకున్న మెట్పల్లి కి చెందిన అమ్మా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు పుల్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బాధితులకు నిత్యావసర సరుకులు, పిల్లలకు బట్టలను సోమవారం బాధితుల ఇంటికి వెళ్లి అందజేశారు.కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని పుల్ల శ్రీనివాస్ గౌడ్ కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కనక నాగేష్, మాజీ సర్పంచ్ తలారి ఆనంద్, కాస ప్రశాంత్, విగ్నేష్,ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## క్రికెట్ కిట్లు పంపిణీ



ప్రజాపక్షం/ధర్మపురి : ధర్మపురి పట్టణంలోని 13వ వార్డు పరిధిలోని యువకులకు రూ. 40 వేల విలువగల క్రికెట్ కిట్లను కౌన్సిలర్ చీపిరిశెట్టి రాజేష్ అందజేశారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో అందించిన క్రికెట్ సామగ్రి వల్ల యువతలో క్రీడా సామర్థ్యాలు పెంపొందించునున్నాయని రాజేష్ తెలిపారు.మంత్రి అడ్లూరి సహకారంతో వార్డు అభివృద్ధి, యువత సంక్షేమానికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కౌన్సిలర్ రాజేష్ చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానికులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# జనగణన సిబ్బందికి ప్రజలు సహకరించాలి

### జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : జనగణన 2027 మొదటి దశలో భాగంగా నేటి నుండి జూన్ 9 వరకు ఇంటింటికీ వచ్చి ఎన్యూమరేషన్ చేసే సిబ్బందికి ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ కోరారు. జనగణన మొదటి దశలో భాగంగా సిరిసిల్ల పట్టణం లోని సుభాష్ నగర్ లో ఎన్యూమరేటర్లు ఇండ్ల గణన కోసం చేస్తున్న మ్యాపింగ్ ప్రక్రియను సోమవారం కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. జనగణన ప్రక్రియ చాలా ముఖ్యమైనదని, గణాంకాల రూపకల్పనకు సమగ్ర, ఖచ్చితమైన వివరాలను ప్రజలు అందించి జనగణన సిబ్బందికి సహకరించాలని కలెక్టర్ అన్నారు. ఈరోజు నుండి 3 రోజుల పాటు ఇండ్ల గణన కోసం బ్లాక్ వారీగా మ్యాపింగ్ చేయడం జరుగుతుందని, తదనంతరం ప్రతీ ఇంటి నుండి వివరాలు సేకరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 173 మంది సూపర్ వైజర్లు, 1025 మంది ఎన్యూమరేటర్లకు శిక్షణ అందించామని, ఎన్యూమరేటర్లకు ఫోటో, క్యూ ఆర్ కోడ్ తో కలిగిన గుర్తింపు కార్డులు అందించడం జరిగిందని, దానిని స్కాన్ చేస్తే అధికారిక వెబ్ సైట్ లో పొంది ఉంచిన వారి పూర్తి వివరాలు వస్తాయని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు. వారు అడిగే 33 రకాల ప్రశ్నలకు సమాధానాలు చెప్పి సహకరించాలని కోరారు. వేసవి కాలం దృష్ట్యా క్షేత్ర స్థాయిలో ఎన్యూమరేటర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. జనగణన పేరుతో ఎవరైనా అనుమానిత వ్యక్తులు మీ ఇంటికి వచ్చి వివరాలు అడిగే అవకాశం ఉంటుందని, అలాంటి వ్యక్తుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. పరిశీలనలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస చారి, మున్సిపల్ కమీషనర్ ఖదీర్ పాషా, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్, తదితరులు ఉన్నారు.

## మహిళల భద్రతపై షీ టీమ్ అవగాహన సదస్సు

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్: రామగుండం సీపీ ఆదేశాల మేరకు పెద్దపెల్లి షీ టీమ్ ఆధ్వర్యంలో పెద్దపెల్లి జాగృతి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మహిళల కోసం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఇన్‌చార్జ్ ఎస్ఐ లావణ్య పాల్గొని మహిళల భద్రత, బాలల రక్షణ,ఆన్‌లైన్ మోసాలు మరియు యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు.మహిళల రక్షణ కోసం ప్రతిరోజూ బస్టాండ్లు, ప్రధాన చౌరస్తాలు, జనసమ్మర్థ ప్రాంతాలు,కళాశాలల వద్ద షీ టీమ్ నిరంతరం పహారా నిర్వహిస్తోందని తెలిపారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థినులు భయపడకుండా 63039 2 3700 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు.ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు.అత్యాశకు లోనై సైబర్ నేరాలు,ఆన్‌లైన్ మోసాలు,లోన్ యాప్‌ల బారిన పడవద్దని సూచించారు. ఎవరైనా ఆన్‌లైన్ మోసాలకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నా లేదా బెదిరింపులు ఎదురైనా వెంటనే 100 లేదా 112 నంబర్లకు డయల్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు సురేష్, మౌనిక,స్నేహలత,తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పదవి నుండి బండి సంజయ్‌ని బిజెపి బర్తరఫ్ చేయాలి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుడు సంగీతం శ్రీనివాస్




ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : హిందూ మైనర్ బాలికపై అత్యాచారం చేసిన కేంద్ర మంత్రి కుమారునిపై బిజెపి నాయకులు ఎందుకు మాట్లాడటం లేదని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ప్రశ్నించారు. సోమవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. దేశం కోసం, ధర్మం కోసం అని ప్రగల్బాలు పలికే బిజెపి నాయకులు ఒక్కరు కూడా మాట్లాడంలేదనీ నోర్లు మూతపడ్డాయెందుకనీ అడిగారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పదవి నుండి బండి సంజయ్ ని బర్తరఫ్ చేయాలని, ఎంపీ పదవికి రాజీనామా చేయించాలని కేంద్ర ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. హిందూ బాలికకు న్యాయం చేయడంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఇప్పటికే బాధితులను బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేసి విచారణ జరిపిస్తున్నారని, నిష్పక్షపాతంగా విచారణ జరిపి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పోలీసులకు ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. నిజనిర్ధారణ కమిటీ ద్వారా నిజాలు బయటపడాలంటే బండి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, కూరపాటి శ్రీశైలం, లింగాల భూపతి, గోలి వెంకటరమణ, గాజుల సాగర్, గురు బాబు, బాల్ రాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థకు చేరిన చెంచుల గృహాలకు మహర్దశ



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మానవత్వాన్ని చాటుకున్నారు.ముత్తారం మండలం పారుపల్లి గ్రామంలో 23 ఏళ్ల దుర్భర స్థితిలో ఉన్న చెంచు కుటుంబాల గోడును విన్న ఆయన,తక్షణమే వారికి అండగా నిలిచారు.

**23 ఏళ్ల తర్వాత గృహాలకు మరమ్మత్తులు :** సుమారు 23 ఏళ్ల క్రితం ముత్తారం ఎస్సైగా పనిచేసిన అప్పటి ఎస్ఐ ఎడ్ల మహేష్ ప్రత్యేక చొరవ దాతల సహకారంతో పారుపల్లిలో 15 మంది చెంచు కుటుంబాల కోసం ఇళ్లను నిర్మించారు. 25వ తేదీ ఏప్రిల్ 2023 సంవత్సరంలో అప్పటి హోం శాఖ మంత్రి దేవేందర్ గౌడ్ తో గృహాలను ప్రారంభించి చెంచులకు ఇండ్లను అప్పగించారు.అయితే అప్పటినుండి నేటి వరకు సరైన నిర్వహణ లేక కాలక్రమేణా ఇవన్నీ శిథిలావస్థకు చేరాయి. ఇటీవల పారుపల్లి పర్యటనలో చెంచుల నివాసాలను పరిశీలించిన కలెక్టర్ శ్రీహర్ష, వారి పరిస్థితి చూసి చలించిపోయారు. వెనువెంటనే స్పందించి, ఆ గృహాలకు మరమ్మత్తులు చేపట్టాలని సింగరేణి కాంట్రాక్టర్లను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో ప్రస్తుతం ఇళ్ల పునరుద్ధరణ పనులు సోమవారం ప్రారంభమై జరుగుతుండటంతో చెంచు కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.

**ఆధార్, రేషన్ కార్డులతో సామాజిక భద్రత :** కేవలం గృహాలే కాకుండా, కనీస గుర్తింపు కార్డులు లేక ప్రభుత్వ ఫలాలకు దూరమవుతున్న చెంచులకు కలెక్టర్ అండగా నిలిచారు. తన ప్రత్యేక చొరవతో వారికి ఆధార్ "కార్డులు,రేషన్ కార్డులు మంజూరు చేయించారు. మా పాలిట కలెక్టర్ గారు దేవుడిలా వచ్చారు" అంటూ చెంచులు ఈ సందర్భంగా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. నిరుపేదల సంక్షేమం పట్ల కలెక్టర్ కనబరిచిన ఈ చొరవపై స్థానికంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## బండిసంజయ్ తనయుడిపై కఠినచర్యలు తీసుకోవాలి..

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:కేంద్రమంత్రి బండిసంజయ్ తనయుడిపై కఠినచర్యలు తీసుకోవాలని ఆయన కుమారుడి ఘటనలో నైతిక భాధ్యత బండిసంజయ్ రాజీనామా చేయాలని ఎల్లారెడ్డిపేటలో మీడియా సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,అందెసు భాష్ సోమవారం మాట్లాడారు.బండిసంజయ్ ను వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.కేంద్రమంత్రి బండిసంజయ్ కుమారుడు సాయిభగీరథ్ మైనర్ బాలికను లైంగికంగా వేధించిన కేసులో అతనిపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు.ఈ ఘటనకు నైతిక భాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామ చేయాలని కేంద్ర మంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేయాలని భారతరాష్ట్ర సమితి తరపున డిమాండ్ నాయకులు డిమాండ్ చేశారు.వెంటనే తనపదవికి రాజీనామ చేయాలని వివేకరుల ప్రకటనలో పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆయన వెంట వర్ధ్యకృష్ణ హరి,గుండారపు కృష్ణారెడ్డి,బీఆర్ఎస్ నాయకులు ఎలుగందుల నర్సింహులు,జబ్బార్,మహిళా నాయకులు వెంట ఉన్నారు.

## బండి సంజయ్ కుమారున్ని వెంటనే అరెస్ట్ చేయాలి...

ప్రజాపక్షం/వీర్నపల్లి:బిజెపిఅగ్రనేత, ఎంపి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ ను వెంటనే అరెస్ట్ చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గుజ్జుల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్ బాలికపై అత్యాచారం ఘటనలో భగీరథపై పోక్సో కేసు నమోదై మూడు రోజులైన ఇంతవరకు అతన్ని అరెస్టు చేయకపోవడం అత్యంత విచారకరమైన విషయం అని అన్నారు. ఈ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ బండి సంజయ్ తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలన్నారు. మోదీ ప్రభుత్వ పాలనలో ఆడపిల్లలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, నాయకులు గద్దెరాసి భగవంతం, గోగూరి రమేష్, సుదర్శన్, గంగయ్య, పొత్తూరి రాములు, మల్లారపు రాజయ్య, కత్తెరపాక అశోక్, బుర్ర వేణు, దాసరపు లింబాద్రి ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన



ప్రజాపక్షం/ముత్తారం :పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని జిల్లెల్లపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో నూతన తరగతి గదుల నిర్మాణానికి సోమవారం సర్పంచ్ గద్ద రాజేశం, మండల విద్యాధికారి హరిప్రసాద్ శంకు స్థాపనకార్యక్రమం ఘన ంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గద్దం రాజశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమ ంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా ఈ నూతన గదులను నిర్మిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన వల్ల వి ద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కుల్ల రాజేందర్, ఉపాధ్యాయు లు వెంకటేష్,గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉప సర్పంచ్,పాఠశాల కమిటీ సభ్యులతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం : పాఠశాలలో నిర్వహించే సమ్మర్ క్యాంపులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బంధం గోపి విద్యార్థులకు సూచించారు.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంపును గ్రామ సర్పంచ్ బద్దం గోపి సోమవారం ప్రారంభించారు. అనంతరం మండల విద్యాధికారి బండారి మధు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ క్యాంపులో 6 నుంచి 9వ తరగతి విద్యార్థులు చేరవచ్చని తెలిపారు. డ్రాయింగ్, రైటింగ్ స్కిల్స్, క్లాసికల్ డాన్స్, మ్యూజిక్, చెస్, కబడ్డీ, పర్సనాలిటీ డెవలప్మెంట్, అబాకస్, సైన్స్ ఎక్స్పరిమెంట్స్ వంటి శిక్షణలు అందించనున్నట్లు చెప్పారు.విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, స్నాక్స్ కూడా అందజేయనున్నట్లు ఎంఈఓ తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం చిన్నయ్య, పిఏసిఎస్ చైర్మన్ పవన్,నాయకులు పంతంగి వెంకటేష్, పిట్లవంశి,సిఆర్పిలు రవీందర్,శివరాం,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/ మావల:** జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్ సమీపంలో గల ఠాకూర్ హోటల్ బస్టాండ్ వద్ద సామనుజ్ఞ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ట్రస్ట్ చైర్మన్, న్యాయవాది కె. విశ్వనాథ్ .. ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రతిమా రెడ్డితో కలిసి దీనిని ప్రారంభించి, ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి ఎండల దృష్ట్యా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎయిర్‌బస్ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సురం తిరుపతి రెడ్డి, ట్రస్ట్ సభ్యులు సోనీ, వెంకట్ రమణ, సుధాకర్, గిరిబాబు యాదవ్, ముజఫర్, మణికంఠ ప్రసాద్ పాల్గొన్నారు.

# జొన్న లేపతో పాడి రైతు జాగ్రత

**ప్రజాపక్షం/ నేరడిగొండ:** మండలంలో రబీ పంటగా సాగు చేసిన జొన్న కోత అనంతరం వచ్చే లేప పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల పశు వైద్యాధికారి రాథోడ్ జీవన్ సూచించారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. జొన్న కోసిన తర్వాత కొత్తగా వచ్చే ఆకులు తినడం వల్ల పశువులు, మేకలు, గొర్రెలు మృత్యువాత పడే అవకాశం ఉందన్నారు. జొన్న కోసిన వెంటనే రైతులు దుక్కులు దున్ని లేప రాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. దున్నని పక్షంలో ఆ లేప విషపూరితంగా మారుతుందని, పశువులు వాటిని మేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పాడి రైతులు అప్రమత్తంగా ఉండి తమ పశుసంపదను కాపాడుకోవాలని సూచించారు.

# జెడ్‌పి ఎస్‌హెచ్ లో సమ్మర్ క్యాంప్



**ప్రజాపక్షం/పెంచికలపేట్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థుల కోసం సమ్మర్ క్యాంప్ సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్‌లు భక్తు రాంచందర్, షేక్ ఉస్మాన్, ఏఏపీసీ చైర్మన్ స్వప్న, పాల్గొన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక, క్రీడా,సృజనాత్మక కార్యక్రమాలను నిర్వహించి వారి ప్రతిభను వెలికితీసేలా ఈ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు సెలవులను సద్వినియోగం చేసుకుని కొత్త విషయాలు నేర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయ నిర్మల స్థానికులు భాస్కర్ గ్రామస్తులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్‌సి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం /సిర్పూర్‌టి :** సిర్పూర్‌టి మండలంలో పరిగాం గ్రామంలో ఎస్‌సి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్ భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు.గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాల్‌ను నిర్మించి శుభకార్యాలు,సమావేశాలు నిర్వహించుకునేందుకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తామని తెలిపారు.గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను స్థానిక ప్రజలు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లగా, వాటిపై సానుకూలంగా స్పందించిన ఆయన త్వరలోనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లావణ్య, ఉపసర్పంచ్,కాంగ్రెస్ పార్టీ సిర్పూర్ మండల అధ్యక్షులు అఖిల్ అమ్మద్,మాజీ జెడ్పీటీసీ సభ్యులు ధోని రవీందర్, మాజీ ఎంపీటీసీలు సోహెల్ అమ్మద్, ఎలుములే కిషోర్,నాయకులు అమీర్, కొండయ్యా,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

### అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యువరాజ్ మార్మాట్



**ప్రజాపక్షం /ఆసిఫాబాద్ :** పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ (లోకల్ బాడి ) యువరాజ్ మార్మాట్ అన్నారు సోమవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణా మోడల్ పాఠశాలల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమములో జిల్లా విద్యా శాఖ అధికారి లలితా, ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మెన్ ఆకాష్ ,వైస్ చైర్మెన్ యండి అహ్మద్ తో ,కలిసి అదనపు కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్బంగా బాలికల ప్రత్యేక టాయిలెట్ల పనులను భూమి పూజ నిర్వహించారు.అనతరం ఏర్పాటు చేసిన కార్యక్రమములో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తిసుకుంటున్నామన్నారు.బాలికలకు ప్రత్యేక టాయిలెట్ల నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు విద్యార్థులకు వేసవి శిబిరాలు నిర్వహించి క్రీడలు , డ్రాయింగ్ ,చిత్ర లేఖనం లో మెలుకువలు పై శిక్షణ యివ్వడం జరుగుతుందని అన్నారు.10 వ తరగతి,ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరి పరిక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రత్యేక కోచింగ్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జన గణనకు ప్రజలు సహకరించాలి

### తహసీల్దార్ రహీముద్దీన్



**ప్రజాపక్షం /సిర్పూర్‌టి :** జన గణన ప్రక్రియ నేపథ్యంలో సిర్పూర్‌టి మండల ఛార్జ్ ఆఫీసర్. తహసీల్దార్ రహీముద్దీన్ సోమవారం సిర్పూర్ టీ మండలంలోని అరబ్ మొహల్లాను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా మండల ప్రజలకు పలు సూచనలు చేశారు.జనాభా గణన నిర్వహించేందుకు గ్రామాలకు వచ్చే ఉపాధ్యాయులు. సిబ్బందికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు. వారు అడిగే వివరాలను సరైన విధంగా అందించాలని సూచించారు. ప్రజలు అందించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని, ఈ వివరాల వలన ఎటువంటి సంక్షేమ పథకాలు రద్దు కావని స్పష్టం చేశారు.అలాగే, పంచాయతీ కార్యదర్శులు,గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు అందుబాటులో ఉండి జనాభా గణన నిర్వహించే ఉపాధ్యాయులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు.జనాభా గణన ద్వారా దేశ అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించడంతో పాటు విద్య, వైద్యం, రహదారులు,తాగునీరు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం సరైన నిర్ణయాలు తీసుకునేందుకు ఉపయోగపడుతుందని తహసీల్దార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిఎస్ఓ జయభాస్కర్,టెక్నికల్ అసిస్టెంట్ జునగరే మనీషా, మాస్టర్ ట్రైనర్ జావిద్ అహ్మద్,ఎన్యూమరేటర్ మజర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు అవగాహన కార్యక్రమం



**ప్రజాపక్షం /రెబ్బన :** ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వారోత్సవాలలో భాగంగా మరియు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అని కార్యక్రమాలను డాక్టర్ బి.రాజశేఖర్ విస్తరణ శాస్త్రవేత్త,డాక్టర్ దేవా అనిల్ పంటల ఉత్పత్తి శాస్త్రవేత్త కొండపల్లి గ్రామం రెబ్బెన మండలంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం వ్యవసాయ శాఖ వారి సౌకర్యం సహకారంతో నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా యూరియా వినియోగం తగ్గింపు రైతులు అవసరానికి మించి యూరియా వాడకుండా, సమతుల్య ఎరువుల వినియోగంపై అవగాహన పొందుతారు. దీంతో ఖర్చు తగ్గి, నేల ఆరోగ్యం మెరుగుపడుతుంది.2. వ్యవసాయ రసాయనాల సముచిత వినియోగం పెస్టిసైడ్స్,ఫంగిసైడ్స్ వంటి రసాయనాలను సరైన మోతాదులో, సరైన సమయంలో వాడడం నేర్చుకుంటారు. ఇది పంటల నాణ్యతను పెంచుతుంది మరియు సాగు ఖర్చును తగ్గిస్తుంది. పంట వైవిధ్యం ఒకే పంటపై ఆధారపడకుండా, వివిధ పంటలను సాగు చేయడం ద్వారా రైతులకు ఆదాయం స్థిరంగా ఉంటుంది..మార్కెట్ ఆధారిత వరి రకాలు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వరి రకాలను ఎంపిక చేసుకోవడం. దీని ద్వారా రైతులు మెరుగైన ధర పొందగలుగుతారు.నీటి ఆదా పద్ధతులు డ్రిప్, స్ప్రింక్లర్ వంటి నీటి సంరక్షణ పద్ధతులు నేర్చుకుని నీటిని సమర్థంగా వినియోగిస్తారు.సేంద్రీయ వ్యవసాయం రసాయనాల వినియోగం తగ్గించి, సేంద్రీయ పద్ధతులను అనుసరించడం వల్ల పంటల నాణ్యత,నేల ఆరోగ్యం మెరుగుపడుతుంది.ఈ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ శాంత పోచం,ఎఇఒ కృపామణి,రైతులు పాల్గొన్నారు.

# కౌటాల కెజిబివిలో అదనపు డార్మిటరీ నిర్మాణ పనులు



**ప్రజాపక్షం/కౌటాల :** మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలలో ఎడ్యుకేషన్ వీక్ సందర్భంగా అదనపు డార్మిటరీ నిర్మాణ పనులను మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్ధాల దేవయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు వసతి సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలిపారు.కేజీబివిలో నిర్మించనున్న అదనపు డార్మిటరీ ద్వారా విద్యార్థినులకు మరింత సౌకర్యవంతమైన వసతి అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు.కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కోట ప్రసాద్,ఎంఈవో గోడం నానాజీ,కౌటాల కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ రాంచందర్ రావు,ఎస్వో పవిత్ర, ఉప సర్పంచ్ డబ్బా గోపాల్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దుర్గం జానకిరాం,అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/పెంచికలపేట్ :** పెంచికల్‌పేట్ మండలంలోని ఎల్కపల్లి గ్రామంలో వరి పంట కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ భక్తు రాంచందర్ సోమవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన వరి పంటను ప్రభుత్వం త్వరితగతిన కొనుగోలు చేసి, రైతుల ఖాతాల్లో డబ్బులు వెంటనే జమ చేయాలని అధికారులను కోరారు.రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం తూకం, నాణ్యత పరిశీలనలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అలాగే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పూర్తిస్థాయిలో అందేలా చర్యలు చేపట్టాలని కోరారు."రైతే దేశానికి వెన్నెముక రైతులు సంతోషంగా ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి. రైతుల కష్టం వృథా కాకుండా ప్రభుత్వం వెంటనే చెల్లింపులు చేయాలి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఓ రామకృష్ణ,ఆర్ఐ అధికారి,వెలుగు సిబ్బంది సంగీత, గ్రామ నాయకులు,రైతులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వృద్ధురాలి ఆత్మహత్య



**ప్రజాపక్షం /మందమర్రి :** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని మూడో జోన్ పరిధిలో ఓ వృద్ధురాలు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.వృద్ధాప్యంతో పాటు అనారోగ్య సమస్యల కారణంగా తీవ్ర మనస్తాపానికి గురై ఈ దారుణానికి పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం.. మందమర్రికి చెందిన గసకంటి శంకర్ తల్లి కాంతమ్మ (85) గత కొంతకాలంగా వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. ఆరోగ్య పరిస్థితి రోజురోజుకు క్షీణించడంతో ఆమె తీవ్ర నిరాశకు లోనైనట్లు తెలిసింది.ఇదిలా ఉండగా, శంకర్ భార్య వారం రోజుల క్రితం పనిమీద స్వగ్రామానికి వెళ్లగా, శంకర్ కూడా రెండు రోజుల క్రితం పనుల నిమిత్తం బయటకు వెళ్లినట్లు సమాచారం. ఇంట్లో కాంతమ్మతో పాటు మనవడు వెంకటేష్ మాత్రమే ఉన్నాడు. ఆదివారం ఉదయం సుమారు 9:30 గంటల సమయంలో వెంకటేష్ నానమ్మకు భోజనం సిద్ధం చేసి తినమని చెప్పి స్నేహితుడి వివాహ కార్యక్రమానికి వెళ్లాడు.అనంతరం రాత్రి సుమారు 11 గంటల సమయంలో ఇంటికి తిరిగి వచ్చి చూడగా,కాంతమ్మ ఇంట్లో చున్నితో ఉరివేసుకొని మృతిచెందిన దృశ్యం కనిపించడంతో కుటుంబ సభ్యులు షాక్‌కు గురయ్యారు. గత నాలుగు రోజులుగా తీవ్ర అనారోగ్యం, వృద్ధాప్య బాధలతో ఆమె సరిగా ఆహారం తీసుకోకపోవడంతో పాటు జీవితంపై విరక్తి చెందినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు.ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈ ఘటనకు పాల్పడినట్లు భావిస్తున్నామని వారు పేర్కొన్నారు. మృతురాలి కుమారుడు గసకంటి శంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ నరేష్ వెల్లడించారు.



## వాహనాలు తనిఖీ

ప్రజాపక్షం / లోకేశ్వరం : లోకేశ్వరం మండలంలోని అర్లీ ఎక్స్ రోడ్డు వద్ద ఎస్.ఐ. అశోక్, సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ చేయరాదని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని సరైన ధృవపత్రాలు వెంట ఉంచుకోవాలని నియమాలు పాటించాలని లేనిచో ఫైన్‌లు తప్పవని పలు సూచనలు తెలియజేశారు.

## ఇంటర్వ్యూలు

ప్రజాపక్షం/భీమ్‌గల్ : మైనార్టీ కార్పోరేషన్ ద్వారా ఈస్కూటర్, టూల్‌కిట్స్ అండ్ జనరేటర్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సోమవారం ఎంపీడీఓ గంగుల సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించామన్నారు. తుర్క కాషా ముస్లిం లు టూల్ కిట్స్ అండ్ జనరేటర్స్ కోసం 13 మంది దరఖాస్తు చేసుకోగా ఇంటర్వ్యూకు 11 మంది హాజరయ్యారని అదేవిధంగా ఈ స్కూటర్స్ కోసం 20 మంది దరఖాస్తు చేసుకోగా 11 మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారన్నారు. ఎపిఓ న ర్స య్య, సీనియర్ అసిస్టెంట్ ప్రిన్స్ పాల్గొన్నా రు.

## బండి సంజయ్ కొడుకుని అరెస్టు చేయండి

ప్రజాపక్షం / బోథ్ : మైనర్ బిసి మహిళలను లైంగిక వేధింపుల కేసులో పోక్సోకేసు నమోదైన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరత్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ బోథ్ ఎం.ఎల్.ఏ. అనీల్ జాదవ్ ఆదేశానుసారం బోథ్ పోలీసు స్టేషన్‌లో పిటీషన్ సోమవారం అందజేసిన బోథ్ మండల బీ.ఆర్.ఎస్. పార్టీ నాయకులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు సమ్మర్ క్యాంప్

ప్రజాపక్షం / తానూర్ : మండల కేంద్రంలోని జడ్.పి.ఎస్.ఎస్. పాఠశాలలో ప్రజా పాలన విద్యా వారోత్సవాలలో భాగంగా విద్యార్థుల కోసం ఇండోర్ క్రీడలు, ఆటలపై పి.ఎ. శ్రీ సమ్మర్ క్యాంపు సోమవారం ఘనంగా ప్రారంభించారు. ముఖ్య అతిథిగా ఎం.ఇ.ఓ. నరేందర్ హాజరై విద్యార్థులకు క్రీడల ప్రాముఖ్యతను వివరించారు. జడ్‌పిఎస్‌ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాలోడ్ సాయిబాబు, మాట్లాడుతూ విద్యార్థులు సెలవులను సద్వినియోగం చేసుకొని చెస్, క్యారం, టెన్నిస్ వంటి ఇండోర్ గేమ్స్‌లో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. పిఇటి దేవేందర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సమ్మర్ క్యాంపులో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ క్యాంపు ద్వారా విద్యార్థుల్లో ఆలోచనా శక్తి , క్రమశిక్షణ, స్నేహభావం పెంపొందుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఫారూక్, పంచాయతీ కార్యదర్శి షఫీక్ , వార్డు సభ్యులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## 15 రోజుల్లో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి

### ముఖ్య ఎలక్ట్రోల్ అధికారి సుదర్శన్ రెడ్డి




ప్రజా పక్షం/ఆసిఫాబాద్ : రాష్ట్రంలో వచ్చే 15 రోజుల లోపు ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ 90% పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.సోమవారం హైదరాబాదులోని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోల్ అధికారి కార్యాలయం నుండి జిహెచ్ఎంసి కమిషనర్ అన్ని జిల్లాల కలెక్టర్లు అదనపు కలెక్టర్లు తో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోల్ అధికారి సుదర్శన్ రెడ్డి పాల్గొన్న ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోల్ అధికారి మాట్లాడుతూ రాష్ట్రంలో చేపడుతున్న ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా 15 రోజులలో మ్యాపింగ్ ప్రక్రియను 90% పూర్తి చేయాలని అన్నారు.బిఎల్ఓలకు గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు ఓటర్ల ప్రత్యేక సవరణ పై ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు దీనిపై విస్తృత ప్రచారం చేపట్టాలన్నరు.వివరాల నమోదు కొరకు అవసరమైన డాటా ఆపరేటర్లను నియమించాలన్నారు. గ్రామం వదిలి వెళ్లిపోయిన ఓటర్లు మరణించిన ఓటర్లలను నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి తొలగించాలన్నారు. పెండింగ్లో ఉన్న ఫారం 7,8 దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలన్నారు. సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి కలెక్టర్ కె. హరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాల్లో ఓటర్ల ప్రత్యేకసమగ్ర సవరణలో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను ఎలాంటి పొరపాటు జరగకుండా 90% చేరేలా ప్రత్యేక కార్యాచరణ రుపొందించినట్లు తెలిపారు. బిఎల్ఓ లు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించడం రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణపై వివరించడం ,ప్రత్యేక శిబిరాలు విస్తృత ప్రచారం నిర్వహించడానికి చర్యలు తీసుకుంటామన్నారు.ఎస్‌హెచ్ జి మహిళల సహకారంతో మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. బిఎల్ఓ లకు గుర్తింపు కార్డులు అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమములో తహసీల్దార్లు రియాజ్ అలీ, సూర్యప్రకాష్ , కవిత, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు జమీల్, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్‌లోని లాడ్జీలు, హోటళ్లపై పోలీసుల దాడులు



ప్రజాపక్షం / నిర్మల్ : నిర్మల్ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసులు తమ నిఘాను ముమ్మరం చేశారు. జిల్లా ఎస్‌పి డా. జి.జానకీ షర్మిలపిలుపునిచ్చిన "నిర్మల్ పోలీస్.... మీ పోలీస్" కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఉన్న లాడ్జీలు, హోటళ్లపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. జిల్లా డిఎస్‌పి శ్రీనివాస్ స్వయంగా క్షేత్ర స్థాయిలోకి దిగి, పట్టణ ఇన్స్‌పెక్టర్ సమ్మయ్య, భారీ పోలీస్ బలగంతో కలిసి ప్రతి గదిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ ఆకస్మిక సోదాలతో పట్టణంలోని లాడ్జి నిర్వాహకులలో ఒక్కసారిగా కలకలం రేగింది. ఈ తనిఖీల సందర్భంగా డిఎస్‌పి శ్రీనివాస్ మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలో నేరాల నియంత్రణకు, అసాంఘిక శక్తులు ఆశ్రయం పొందకుండా ఉండేందుకు ఈ తనిఖీలు చేపట్టినట్లు వెల్లడించారు. లాడ్జికి వచ్చే అతిథుల వివరాల నమోదులో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ప్రతి ఒక్క కస్టమర్ యొక్క ఒరిజినల్ ఆధార్‌కార్డు, లేదా ఇతర గుర్తింపు కార్డులను ఫోటో కాపి తీసుకున్న తర్వాతే గదులు కేటాయించాలని, రిజిస్టర్లలో వారి ఫోన్ నెంబర్లు, వచ్చిన ప్రాంతం మరియు వెళ్ళే ఉద్దేశ్యాన్ని స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు. గదుల్లో బస చేసే వారి ప్రవర్తనపై నిరంతరం నిఘా ఉంచాలని, ఏమాత్రం అనుమానం వచ్చినా వెంటనే డయల్ 100కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. ముఖ్యంగా సిసి కెమెరాల నిర్వహణపై డి.ఎస్పీ కఠిన ఆదేశాలు జారీ చేశారు. మైనర్ల విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని, అనుమానాస్పద జంటలు, వస్తే వారి తల్లిదండ్రుల వివరాలను కూడా సేకరించాలని సూచించారు. ప్రజల రక్షణ కోసం పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నారని శాంతి భద్రతల పరిరక్షణలో వ్యాపారస్తులు, సామాన్య ప్రజలు పోలీసులకు పూర్తి స్థాయిలో సహకరించాలని డి.ఎస్.పి. శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీ కార్యక్రమం పట్టణంలోని బస్టాండ్ పరిసరాలు, మేయిన్‌రోడ్డు మరియు శివారు ప్రాంతాల్లోని పలు హోటళ్ళలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణికి 77 ఫిర్యాదులు



ప్రజాపక్షం/నిజామాబాద్ : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 77 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు, అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ సాయగౌడ్, డీఆర్‌డీఓ సాయన్న, హౌసింగ్ పిఈ నివర్తి, ఎస్‌హెచ్‌ఓ విజయ్‌బాబు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కాగా ఈనెల 15న రాష్ట్ర సమాచార కమిషన్ హాజరవుతున్న నేపథ్యంలో ఆయా శాఖల అధికారులు పూర్తి స్థాయి నివేదికలతో పాల్గొనాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణిలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పిఎం శ్రీ వేసవి శిబిరం

ప్రజాపక్షం / కుంటాల : ప్రజాపాలన విద్యా వారోత్సవాలలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని పి.ఎం. శ్రీ మోడల్ స్కూలులో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివే విద్యార్థుల కోసం వేసవి శిక్షణ శిబిరం స్థానిక సర్పంచ్ జక్కుల గజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు మానసిక ఉల్లాసం, శారీరక వికాసానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు వేసవి సెలవుల్లో ఇంటి వద్ద డిజిటల్ మీడియాకు అలవాటు పడకుండా వారి సృజనాత్మకత నైపుణ్యాలను అభివృద్ధి చేసే లక్ష్యంగా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కమలసింగ్, ప్రిన్సిపాల్ ఎత్రాజ్ రాజు, ఉప సర్పంచ్ పరికిపండ్ల వెంకటరమణ, బాజీరావు పటేల్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పంట కొనుగోళ్లు చేపట్టాలని రైతుల రాస్తారోకో



ప్రజాపక్షం / తానూర్ : మండల కేంద్రంలో రైతులు తమ పంటను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం తానూర్, బెల్తరోడ, రహదారిపై బైఠాయించి భారతీయ కిసాన్ సంఘ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రం ప్రారంభమై 14 రోజులు గడుస్తున్నా ఇంతవరకు ధాన్యం సేకరణ మొదలు పెట్టకోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదాముల వద్ద నిల్వ ఉంచిన కుప్పలు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ధాన్యం కుప్పల కిందకు నీరు చేసి ధాన్యం తడిసి నష్టం వాటిల్లిందని, అధికారుల నిర్లక్ష్యం వల్లే తమకు ఈ దుస్థితి పట్టిందని రైతులు వాపోయారు. కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చి పంట్టించుకోకపోవడం పట్ల అధికారుల తీరును తప్పుబట్టారు. తక్షణమే స్పందించి కొనుగోళ్ళు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు డి.సుభాష్, పూనోడ్ సాయినాథ్, చంద్రకాంత్, పుండలిక్, రైతులు, లక్ష్మణ్ పటేల్, శేక్ అఫ్రోజ్, కిశోర్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ




ప్రజాపక్షం/భీమ్‌గల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం భీమ్‌గల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాలను మున్సిపల్ చైర్మన్ అధ్యర్యంలో ప్రారంభించి కరపత్రాలు, బ్రోచర్లు వాల్‌పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లటంలో విద్యార్థుల పాత్ర కీలకమని మున్సిపల్ చైర్‌పర్సన్ నాగమణి స్వామి అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ హెచ్.నతీష్, వైస్‌చైర్మన్ సుమలత నర్సయ్య, కౌన్సిలర్ సందీప్, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## సౌర విద్యుత్ పర్యావరణ హితం




ప్రజాపక్షం / పెంబి : ఖానాపూర్ నియోజకవర్గం పెంబి మండలంలోని నాగాపూర్ గ్రామంలో సౌర విద్యుత్తుపై సోమవారం గ్రామస్తులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. విద్యుత్తు సరఫరా లేని గ్రామాలకు సోలార్ ప్యానల్‌లు ఎంతో అవసరమని స్వచ్ఛంద సంస్థ చైర్మన్ పాల్ కరుణాకర్ పేర్కొన్నారు. ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా ఈ సోలార్ ప్యానల్‌లని ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సోలార్ విద్యుత్ ద్వారా తక్కువ ఖర్చుతో ఇంటి అవసరాలకు అవసరమైన విద్యుత్తు వినియోగించుకోవచ్చని, ఈ సౌరశక్తి విద్యుత్తును వాడుకోవడం వలన పర్యావరణానికి ఏలాంటి హాని లేకుండా ఉంటుందని, ప్రతి ఒక్క గ్రామంలో సౌర విద్యుత్ వినియోగించుకోవాలని తద్వారా పర్యావరణాన్ని కాపాడినవాళ్ళమవుతామని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్య విలీనం ఆపినందుకు అభినందనలు

ప్రజాపక్షం/నిజామాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ విద్యను స్కూల్ ఎడ్యుకేషన్‌లో కలపకుండా ఉన్నత విద్య నుంచి తొలగిస్తే వచ్చే ఇబ్బందులు తెలిపి ఆ ప్రక్రియను ఆపడానికి రాష్ట్ర ఇంటర్ విద్య ప్రభుత్వ అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి చేసిన కృషిని అభినందిస్తున్నామని జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని డీఐఈఓ కార్యాలయం వద్ద పాలాభిషేకం ఇంటర్ ప్రభుత్వ అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటర్ విద్యను స్కూల్ ఎడ్యుకేషన్‌లో కలిపితే వచ్చే ఇబ్బందులు, సాంకేతిక సమస్యలు, ప్రభుత్వ కళాశాల అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి సిఎం రేవంత్‌రెడ్డికి వివరించారని నర్సయ్య తెలిపారు. ప్రిన్సిపాల్ల సంఘం నాయకులు, లైబ్రేరియన్ సంఘం ప్రతినిధులు, బోధనేతర సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

అన్ని రకాల వడ్లకు రూ.500బోనస్ చెల్లించాలి

ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



**ప్రజాపక్షం/మోర్తాడ్ :** మోర్తాడ్ రైతు ధర్నాలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. రైతు కంట కన్నీరు పెట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వేముల ప్రశాంత్ రెడ్డి మండిపాటు వడ్ల కొనుగోలులో జాప్యం, కోతలతో రైతులను నిలువునా ముంచుతున్న రేవంత్ రెడ్డి సర్కార్ కెసిఆర్ హయాంలో వ్యవసాయం పండుగ. నేడు కాంగ్రెస్ పాలనలో దండగ ప్రైవేట్ వ్యాపారులకు రైతులను తాకట్టు పెడుతున్న ప్రభుత్వం క్వింటాల్ కు రూ. 500 నుంచి రూ. 600 వరకు నష్టం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ వారి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన భారీ రైతు ధర్నాలో బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ధాన్యం కొనుగోలు వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటుకు ముందు రైతులు కరెంట్, నీళ్లు మద్దతు ధర కోసం రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ కెసిఆర్ నాయకత్వంలో పదేళ్ల పాటు వ్యవసాయాన్ని పండుగలా మార్చామని గుర్తు చేశారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు మళ్లీ రోడ్లపై ధర్నాలు చేసే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని ప్రభుత్వం ప్రచారం చేస్తుందే తప్ప, క్షేత్రస్థాయిలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని విమర్శించారు. గన్నీ సంచులు లేవు, లారీలు అందుబాటులో లేవు, కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయని తెలిపారు. లారీలు ఉన్న చోట సంచులు లేవు.. సంచులు ఉన్న చోట లారీలు లేవు అంటూ పౌర సరఫరాల శాఖ వైఫల్యాన్ని ఎండగట్టారు. తాను ఇటీవల నియోజకవర్గంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించినప్పుడు మహిళా రైతులు సహా రైతన్నలు పడుతున్న ఇబ్బందులు చూసి కలచివేసిందన్నారు. వర్గాల భయంతో రైతులు తమ ధాన్యాన్ని ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరలకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాల్‌కు రూ. 2380 ఉండగా, వ్యాపారులు కేవలం రూ. 1750 నుంచి రూ. 1900 వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, దీని వల్ల రైతుకు ఎకరాకు రూ. 15వేల నుంచి రూ. 20వేల వరకు నష్టం జరుగుతోందని వివరించారు. రైస్ మిల్లర్లు తరుగు పేరిట రైతులను బహిరంగంగా దోచుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్, పౌర సరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫోన్లు ఎత్తడం లేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలతోనే బిజీగా ఉన్నారని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా వేముల ప్రశాంత్ రెడ్డి ప్రభుత్వానికి పలు కీలక డిమాండ్లు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే వేగవంతం చేయాలి. సరిపడా గన్నీ సంచులు, లారీలు అందుబాటులో ఉంచాలి. 41.5కిలోలకు మించి తరుగు పేరిట జరుగుతున్న అక్రమ వసూళ్లను కఠినంగా అరికట్టాలి. అన్ని రకాల వడ్లకు క్వింటాల్‌కు రూ. 500బోనస్ వెంటనే చెల్లించాలి. దొడ్డు రకాల ధాన్యానికి కూడా గ్రేడ్ 1 మద్దతు ధర కల్పించాలి. యాప్ విధానాన్ని రద్దు చేసి యూరియాను అన్ని సొసైటీల ద్వారా రైతులకు అందుబాటులో ఉంచాలి. ప్రభుత్వానికి పది రోజుల గడువు ఇస్తున్నామని, ఈలోపు ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయకపోతే బాల్కొండ నియోజవర్గంలోని పోచంపాడ్ నుంచి చిట్టాపూర్ వరకు, ల్కోరా నుంచి కమ్మర్‌పల్లి వరకు ప్రధాన రహదారులను రైతులతో కలిసి దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వంటా వార్పు కార్యక్రమాలతో ఎలా పోరాడామో, అదే స్ఫూర్తితో రైతులే నాయకులుగా ముందుకు వచ్చి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం దిగివచ్చే వరకు రైతుల డిమాండ్లు నెరవేరే వరకు బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ సర్పంచ్ భోఘా ఆనంద్, ఛైర్మన్ బద్దం అశోక్ రెడ్డి, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## పిఎం శ్రీ వేసవి శిక్షణ శిబిరం

**ప్రజాపక్షం / ఖానాపూర్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పి.ఎం. శ్రీ వేసవి శిక్షణ శిభిరాన్ని మస్కాపూర్ పాఠశాలలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖానాపూర్ సి.ఐ. సి.హెచ్. అజయ్ కుమార్, సర్పంచ్ దొనికిని లక్ష్మీ దయానంద్, ఎం.ఇ.ఓ. సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకొని శారీరక, మానసిక ఆరోగ్యానికి దోహదపడే క్రీడలలో అదే విధంగా సృజనాత్మక కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. ప్రతీ విద్యార్థి ప్రతీ రోజు కనీసం ఒక గంట సమయాన్ని వ్యామానికి తమకు ఇష్టమైన ఆటలకు కేటాయించాలని తెలిపారు. ఆటలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసాన్ని కూడా పెంపొందిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్ ఉపాధ్యాయులు షేక్ ఇమ్రాన్, వెన్నం అంజయ్య, సయ్యద్ ఫరాజ్, కిషన్, ప్రసాద్, భువనగిరి నరేందర్, ఇన్స్‌పెక్టర్లు రమేష్, ఇర్ఫాన్, గంగాధర్, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

**ప్రజాపక్షం / భోథ్ :** బోథ్ ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు ఆదునిక సాంకేతిక పరిజ్ఞానంతో నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన 4 ఎల్.ఇ.డి. టీవిలను బోథ్ సర్పంచ్ కుర్మె అన్నపూర్ణ మహేందర్ ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ డిజిటల్ క్లాసుల ద్వారా విద్యార్థులకు సులభంగా పాఠ్యాంశాలు అర్థమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ నాందేవ్, నగేష్‌గౌడ్, డిపార్టమెంట్ ఆఫీసర్ రాజేందర్, లక్ష్మణ్, అనీల్, సి.హెచ్.రవి. యు.అనీల్, విద్యార్థులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన కో ఆప్షన్ సభ్యుల ఎంపిక

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** నిజామాబాద్ మునిసిపాలిటిలో కో ఆప్షన్ సభ్యుల ఎంపిక సోమవారం పూర్తయింది. గత నాలుగు నెలల క్రితం నిజామాబాద్ మునిసిపాలిటి ఎన్నికలు నిర్వహించగా నాటినుండి కో ఆప్సన్ సభ్యులు ఎంపిక ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తరుణంలో కో ఆప్షన్ ఎంపిక సోమవారం ముగిసింది. నిజామాబాద్ మునిసిపల్ ఛైర్‌పర్సన్ కె. ఉమారాణి అద్యక్షతన జరిగింది. పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నిజామాబాద్ మునిసిపల్ మేయర్ స్తానాన్ని ఎంఐఎం మద్దతుతో కాంగ్రెస్ కైవసం చేసుకుంది. దీంతో అధికార పార్టీకి కో ఆప్షన్ సభ్యులు ఎంతో ముఖ్యం. కో ఆప్షన్ సభ్యులు ఎంపికలో పిసిసి అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ సభ్యుల ఎంపికలో కీలక భూమిక వహించారు. స్పెషల్ కేటగిరి జనరల్ కోటాలో ముజీబ్ హైమద్, మాజీ కార్పొరేటర్ బొబ్బిలి మాధురి, కల్లెడ అశోక్ ఎన్నికయ్యారు. మైనార్టీ కోటా కింద ఉజ్మా జరనామ్, సర్దార్ నరేందర్ సింగ్‌లు ఎన్నికయ్యారు.




# ఆరెపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం / మామడ :** మండలంలోని ఆరెపల్లి గ్రామంలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గిరిజన సహకార సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఘనంగా ప్రారంభించారు. నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ సోమ భీం రెడ్డి ఈ కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ, రైతుల మేలుకోరేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, అందుకే వివిధ సంస్థల ద్వారా ప్రతి గింజను కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే వడ్లను అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరెపెల్లి గ్రామ సర్పంచ్ జంగిలి రాజవ్వ మల్లయ్య, ఉప సర్పంచ్ ప్రేమ్ సింగ్, గిరిజన సహకార సంస్థ అధికారులు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటుతో ఆరెపెల్లి చుట్టుపక్కల గ్రామాల రైతులకు ఎంతగానో మేలు జరుగుతుందని సర్పంచ్ రాజవ్వ తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని ఆరబెట్టి తేమ శాతం తగ్గించి కేంద్రానికి తీసుకురావాలని నిర్వహకులు జాదవ్ సుధాకర్ తెలిపారు.

## పిఎం శ్రీ పాఠశాలలో సమ్మర్ క్యాంప్

**ప్రజాపక్షం/ఎడపల్లి:** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు వేసవి సెలవులు ఒక గొప్ప అవకాశమని జాన్కంపేట్ గ్రామ సర్పంచ్ సుంచనకోట అనురాధ కిషన్ గౌడ్ అన్నారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని పిఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ జాన్కంపేట్ పాఠశాలలో 6వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్‌ను ఆమె సోమవారం ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి సమ్మర్ క్యాంప్‌లు నిర్వహించడం శుభపరిణామమని, ఇది విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. మండలంలోని విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ క్యాంప్‌లో విద్యార్థులకు కేవలం చదువే కాకుండా ఇతర రంగాల్లో కూడా నైపుణ్యం పెంచేలా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో సంగీతం, నాట్యం చిత్రలేఖనం, స్టోరీ టెల్లింగ్, చెస్, ఇండోర్ గేమ్స్, క్రికెట్ వంటి వాటిపై శిక్షణ ఉంటుందని, ప్రతిరోజు ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు కొనసాగుతుందని, 25వ తేదీ వరకు క్యాంప్ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణ, వార్డు సభ్యులు క్రాంతి కుమార్, తాహేర్, మురళి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడాకారునికి సన్మానం



**ప్రజాపక్షం/ముప్కాల్:** మండలంలోని వేంపలి గ్రామానికి చెందిన తేలు శ్రీనివాస్ కుమారుడైన తేలు శివచరణ్ ఇటీవల స్పోర్ట్స్‌కు ఎంపిక కావటంతో ఆయనను కర్ణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రంజిత్‌గౌడ్, చిట్టి పటేల్ శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేసి మాట్లాడారు. భవిష్యత్తులో మరింత ఉన్నతస్థాయికి చేరి గ్రామానికి, రాష్ట్రానికి పేరు తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో క్రీడాకారులు రాణాప్రతాప్, ద్యాగ మహేష్, భరత్‌రాజ్, శ్రీనివాస్, నర్సయ్య, అజయ్, లక్ష్మణ్ పటేల్ పాల్గొన్నారు.

## మొరం అక్రమ తవ్వకాలపై మెరుపు దాడి

2 జెసిబి యంత్రాలు, 13 ట్రాక్టర్లు స్వాధీనం



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** నిజామాబాద్ పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు, జిల్లాలో జరుగుతున్న అక్రమ మొరం తవ్వకాలు, అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు వరుస తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా సిసిఎస్ ఎసిపి ఇన్‌చార్జి మస్తాన్ అలీ ఆధ్వర్యంలో చీత ఫోర్సు సిబ్బంది సోమవారం ధర్పల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని మైలారం గ్రామంలోని పెద్దవాగు ప్రాంతంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న పోలీసులు, అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తవ్వకాలు నిర్వహిస్తూ రవాణా చేస్తున్న వాహనాలను గుర్తించారు. వెంటనే మెరుపు దాడి నిర్వహించి తవ్వకాలకు ఉపయోగిస్తున్న రెండు జేసిబి యంత్రాలు, మొరం రవాణాకు వినియోగిస్తున్న 13 ట్రాక్టర్లు స్వాధీనం చేసుకున్నారు. అక్రమ తవ్వకాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగడమే కాకుండా, సహజ వనరులు దెబ్బతింటాయన్నారు. అదేవిధంగా వాగులు, చెరువులు పరిసర ప్రాంతాల పర్యావరణ సమతుల్యతకు కూడా ముప్పు ఏర్పడే అవకాశం ఉందన్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాలను తదుపరి చట్టపరమైన చర్యల కోసం ధర్పల్లి పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్‌వోకి అప్పగించారు. సంబంధిత వ్యక్తులపై మైనింగ్, ఇతర చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణా, ప్రభుత్వ నిబంధనల ఉల్లంఘన వంటి కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు కూడా ఇలాంటి విషయాలపై సమాచారం అందించాలని పోలీసు కమిషనర్ కోరారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిజిటల్ క్లాస్‌రూముల ప్రారంభం




**ప్రజాపక్షం / దిలావర్‌పూర్ :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 11 నుండి 17వ తేదీ వరకు నిర్వహించనున్న విద్యా వారోత్సవాల సందర్భంగా దిలావర్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం విద్యా వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రథమ మహిళ పాల్దె అక్షర, లోలం సర్పంచ్ సూర శ్రీలత, మాడేగాం సర్పంచ్ జాదవ్ మారుతి పాల్గొని కళాశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్‌రూములను ప్రారంభించారు. అనంతరం కళాశాల ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల వివరాలతో రూపొందించిన బ్రౌచర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పి.సుదర్శన్, మాట్లాడుతూ కళాశాల మరింత అభివృద్ధి చెందాలంటే స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఇప్పటివరకు ప్రజా ప్రతినిధులు అందించిన సహకారంతోనే కళాశాల ఈ స్థాయికి చేరుకుందని తెలిపారు. విద్యార్థుల విద్యా ప్రగతికి కళాశాల నిరంతరం కృషి చేస్తోందని చెప్పారు. ప్రభుత్వం సుమారు రూ. 6.50 లక్షల వ్యయంతో నాలుగు డిజిటల్ క్లాస్‌రూములను ఏర్పాటు చేసిందని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.సుదర్శన్, ఏజిఎంసి రామారావు, గ్రామ ప్రథమ మహిళా పాల్దె అక్షర, సర్పంచ్‌లు సూర శ్రీలత, జాదవ్ మారుతి, అధ్యాపకులు, బోదనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాన్సీలింగాపూర్‌లో ఉపాధిహామీ కూలీలతో సమావేశం

**ప్రజాపక్షం/రామాయంపేట:** మండలంలోని జాన్సీలింగాపూర్‌లో సోమవారం ఉపాధి హామీ పని కూలీలతో సోషల్ ఆడిట్ డిఆర్‌పి రమ్య సమావేశమై కూలీలతో మాట్లాడారు. ఈసందర్భంగా కూలీలకు అందే రోజువారీ వేతనాల గురించి అడిగి వేసవికాలంలో కూలీలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. మాస్టర్స్, అటెండెన్స్‌లో పొరపాట్లు లేకుండా చూసుకోవాలని ఫీల్డ్ అసిసెంట్‌కు సూచించారు. ఉంచుతామన్నారు .కూలీలు చేసిన పనికి నిబంధనల ప్రకారం డబ్బులు చెల్లించే విదంగా చర్యలు తీసుకుంటామన్నా రు. ఈకార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్‌తో పా టు కూలీలు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

**ప్రజాపక్షం/మెదక్ :** ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలనీ జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా నలుమూలలనుంచి వచ్చిన ప్రజల నుంచి 67 దరఖాస్తులను స్వీకరించారు. అందులో భూ భారతి 17, పెన్షన్ 10, హౌసింగ్ 6, ఇతర 36 మొత్తం 67. వచ్చిన దరఖాస్తులు పరిష్కరించి ఫిర్యాదు దారులకు సత్వరమే న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పిసిఓ ఎల్లయ్య, డిఆర్ఓ శ్రీనివాసరావు, డిఆర్ఓ అంబదాసు, రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

## ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ

### జిల్లా పౌరసరఫరాధికారి నిత్యానంద్

**ప్రజాపక్షం/మెదక్ :** మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు ముమ్మర ంగా సాగుతుందని జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్ సో మవారం ఒక ప్రకటనలో తెలిపారు. 533 కొనుగోలు కేంద్రాల ద్వారా జిల్లాలో 19206 రైతుల నుండి 90 వేల 685 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని 8326 మంది రైతులకు 96.42 కోట్లు అకౌంట్లో జమ చేసినట్లు వివరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను సందర్శి ంచి కొను గోలు ప్రక్రియ వేగం పుంజుకునేలా చర్యలు చేపడుతున్న ట్లు తెలిపారు. రవాణా సంబంధిత మిల్లులకు తరలిస్తున్నట్లు తెలిపారు.

## మండలంలో గృహ జనగణన

**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** మండల కేంద్రంలో జనగణన గృహ గణన కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు ఇంటింటికి తిరుగుతూ సర్వే చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామాలలో జనగణన గృహ గణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని ఉపాధ్యాయులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశా ల మేరకు జనగణన గృహ గణన కర్యాక్రమాన్ని సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు.సమాచారాన్ని తప్పు కాకుండా నిజాలనా తెలపాలన్నారు. అసత్యాలు చెప్పినట్లయితే మీకే న ష్టం జరుగుతుందన్నారు.్య శ్రీ, సూవాస్, శ్రీ కాంత్ లు పాల్గొన్నారు.

# 13న పాలిసెట్ పరీక్ష

### మంచిర్యాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి



**ప్రజాపక్షం /శ్రీరాంపూర్ :** ఈ నెల 13న (బుధవారం) రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష పాలిసెట్–2026కు మంచిర్యాల డివిజన్ పరిధిలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్, పాలిసెట్ మంచిర్యాల డివిజన్ కోఆర్డినేటర్ ఎన్. డినీల్ కుమార్ తెలిపారు.మూడు సంవత్సరాల ఇంజనీరింగ్, నాన్‌ఇంజనీరింగ్, వ్యవసాయ, వెటర్నరీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఈ పరీక్ష ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరుగుతుందని తెలిపారు.మంచిర్యాల డివిజన్ పరిధిలో మొత్తం 2364 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానుండగా, మంచిర్యాల,నస్పూర్ ప్రాంతాల్లో మొత్తం 8 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులను ఉదయం 10 గంటల నుంచే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నట్లు చెప్పారు.విద్యార్థులు కనీసం గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకొని, ఎలాంటి ఆందోళన లేకుండా ప్రశాంతంగా పరీక్ష రాయాలని సూచించారు.ఓఎంఆర్ షీట్‌లో వివరాలను పొరపాట్లు లేకుండా నింపాలని, వెంట హెచ్ బి/2బి పెన్సిల్‌తో పాటు బ్లూ లేదా బ్లాక్ పెన్ తీసుకురావాలని తెలిపారు.ఉదయం 11 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. హాల్ టికెట్‌పై ఫోటో ప్రింట్ కానీ వారు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో పాటు ఒరిజినల్ ఆధార్ కార్డు తీసుకురావాలని సూచించారు.సెల్‌ఫోన్లు,ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని పేర్కొన్నారు.విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకొని ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా తొలి రోజు కార్యక్రమం



**ప్రజాపక్షం /సిర్పూర్ (టి) :** సిర్పూర్ (టి) ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా చేపట్టిన 7 రోజుల కార్యాచరణ ప్రణాళిక తొలి రోజు కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల అభివృద్ధి, విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన, నాణ్యమైన విద్యపై అవగాహన కల్పించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సి.హెచ్. తిరుపతి సభకు స్వాగతం పలుకుతూ కళాశాల అభివృద్ధికి చేపడుతున్న చర్యలను వివరించారు. గత సంవత్సరాల్లో కళాశాల విద్యార్థులు సాధించిన ఉత్తమ ఫలితాలు,వివిధ రంగాల్లో సాధించిన విజయాలను ప్రతిబింబించే బ్రోచర్లు, పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు.అలాగే విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన బోధన అందించేందుకు ఏర్పాటు చేసిన ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ సిస్టమ్ (ఐఎఫ్‌పీలు/ఐడీపీలు)ను ప్రారంభించారు. ఈ సదుపాయం ద్వారా విద్యార్థులు సులభంగా పాఠ్యాంశాలను అర్థం చేసుకునే అవకాశం కలుగుతుందని అధ్యాపకులు తెలిపారు.అనంతరం సిర్పూర్ (టి) గ్రామపంచాయతీ సర్పంచ్ వోడ్డేటి నాగమణి సభను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. కళాశాల విద్యార్థులు సాధిస్తున్న అద్భుతమైన ఫలితాలు మండలానికి గర్వకారణమని పేర్కొన్నారు. నాణ్యమైన విద్య ద్వారానే విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోగలరని, ప్రతి విద్యార్థి విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు వోడ్డేటి నానయ్య అధ్యాపకులు ఆసిఫ్, భూపెల్లి తిరుపతి, రమేష్, యాకూబ్ పాషా,రవి,ఘనశ్యామ్,శ్యామ్ మూర్తి, హర్షిత,తదితర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గడువులోగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

### ఎంపిడిఒ రాజేశ్వర్



**ప్రజాపక్షం /మందమర్రి :** పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేసే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు వేగవంతంగా పూర్తి చేసుకోవాలని మందమర్రి ఎంపీడీవో రాజేశ్వర్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని అందుగులపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని ఆయన ఇంటిని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అందిస్తున్న గృహ నిర్మాణ అవకాశాన్ని ప్రతి లబ్ధిదారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.నిర్మాణ పనులను ఆలస్యం చేయకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, కుటుంబ సభ్యులతో సంతోషంగా కొత్త ఇంట్లో నివాసం ఉండాలని ఆకాంక్షించారు.గ్రామీణ ప్రాంతాల్లో పక్కా ఇళ్ల నిర్మాణం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుంటే ప్రతి పేద కుటుంబానికి సురక్షిత నివాసం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తూ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కడారి జీవన్ కుమార్, గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు,అధికారులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజా పక్షం/పెంచికలపేట్ :** పెంచికల్ పేట్ మండలంలోని గుంట్లపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ దుర్గం పోషన్న రైతులతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.అనంతరం అధికారులతో కలిసి ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా సర్పంచ్ దుర్గం పోషన్న మాట్లాడుతూ రైతులు నాణ్యత ప్రమాణాలను పాటించి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరను పొందాలని సూచించారు.ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2389 మరియు కామన్ ధాన్యానికి రూ. 2369 మద్దతు ధర లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గిరుగుల చిన్నయ్య, ఆర్ఐ రాజేశ్వర్, ఐకెపి సీసీ లక్ష్మీ నారాయణ, వివో బోట్లకుంట గంగ, ఏఈఓ గౌసియా బేగం, కార్యదర్శి రాకేష్, ఐకెపి సీఏ బోట్లకుంట రమేష్, రైతులు బండి వెంకటాచలం, ప్రభాకర్, దెబ్బటి వైకుంఠం, దాసరి కైలాసం, దాసరి భూమన్న, సురేష్, ప్రకాష్, ఫీల్డ్ అసిస్టెంట్ దెబ్బటి తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

## బండి భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేయాలి: బిఆర్ఎస్



**ప్రజాపక్షం/ నేరడిగొండః** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలో నిరసన చేపట్టారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సైకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మట్లాడుతూ మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదై ఇన్ని రోజులైనా అరెస్టు చేయకపోవడం దారుణమన్నారు. పోలీసులు నాన్చుడు ధోరణి అవలంబిస్తూ కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. చట్టం అందరికీ సమానంగా వర్తించాలని, నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మండల కన్వీనర్ శివారెడ్డి, సర్పంచ్ రవీందర్ రెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాలు



**ప్రజాపక్షం/ఉట్నూర్:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల కేంద్రంలోని కెబి కాంప్లెక్స్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం విద్యా వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఉట్నూర్ సర్పంచ్ జాదవ్ అనిత శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రిన్సిపాల్ టి.ప్రతాప్‌సింగ్ ఆధ్వర్యంలో విద్యా వారోత్సవాల బ్రోచర్‌తో పాటు, ఈ నెల 15న నిర్వహించనున్న మోగా జాబ్ మేళా పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం కళాశాల ఆవరణలో ఇంకుడు గుంతల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సాయి ప్రసాద్, అధ్యాపకులు డాక్టర్ రాణి, ముజీబ్ పాల్గొన్నారు.

## మండలంలో ఇండ్ల గణన ప్రారంభం

**ప్రజాపక్షం/పెంచికలపేట్ :** పెంచికల్ పేట్ మండలంలో ప్రభుత్వం చేపట్టిన ఇండ్ల గణన కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది.మండల పరిధిలోని గ్రామాలలో అధికారులు,సిబ్బంది ఇంటింటికి వెళ్లి కుటుంబాల వివరాలు,నివాస పరిస్థితులు, సభ్యుల సంఖ్య తదితర సమాచారాన్ని సేకరిస్తున్నారు.ఈ గణన ద్వారా గ్రామాల్లో నివసిస్తున్న ప్రజల సామాజిక,ఆర్థిక పరిస్థితులపై సమగ్ర సమాచారం ప్రభుత్వానికి అందనుంది.భవిష్యత్ సంక్షేమ పథకాల అమలు,మౌలిక వసతుల అభివృద్ధి, అర్హుల గుర్తింపులో ఈ సమాచారం ఉపయోగపడనుందని అధికారులు తెలిపారు.ప్రజలు సరైన వివరాలు అందించి అధికారులకు సహకరించాలని మండల అధికారులు కోరారు.గణన ప్రక్రియను పారదర్శకంగా,వేగవంతంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదగిరి ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ తరగతులు ప్రారంభం

**ప్రజాపక్షం /కాగజ్ నగర్ :** కాగజ్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్)లో సోమవారం నుంచి 25వ తేదీ వరకు 15 రోజులపాటు వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ తెలిపారు.6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిక్షణ కార్యక్రమాలు కొనసాగనున్నాయని పేర్కొన్నారు.శిక్షణ తరగతుల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపాలిటీ చైర్‌పర్సన్ షాహిన్ సుల్తాన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి సెలవులను సద్వినియోగం చేసుకొని చిత్రలేఖనం, క్రీడలు, యోగా, కరాటే వంటి అంశాల్లో విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాలకు విచ్చేసిన చైర్పర్సన్ షాహిన్ సుల్తానను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్,శంకర్, సిఆర్పి మధుకర్,విద్యార్థులు పాల్గొన్నారు.